క్లుప్తంగా

కార్యకర్త మృతికి మంత్రి మేరుగు సంతాపం



సుబ్బారావు మృతదేహానికి నివాళులర్పిస్తున్న మంత్రి మేరుగు నాగార్జున, నాయకులు

మద్దిపాడు: మండలంలోని తెల్లబాడు గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ కార్యకర్త చీకటి సుబ్బారావు అనారోగ్యంతో బాధపడుతూ ఒంగోలు రిమ్స్‌లో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందడంతో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖామంత్రి, వైఎస్సార్ సీపీ సంతనూతలపాడు నియోజకవర్గ అభ్యర్థి మేరుగు నాగార్జున రిమ్స్‌కు చేరుకుని మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. మంత్రి వెంట వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు మండవ అప్పారావు, పార్టీ ప్రధాన కార్యదర్శి, ఎంపీటీసీ వాకా కోటిరెడ్డి, దొడ్డవరం ఎంపీటీసీ మేరుగు పద్మావతి, నాదెండ్ల మహేష్, బొల్లెద్దు సుబ్బారావు, జమ్మల్లమూడి కోటేశ్వరరావు, చీకటి చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందులో పాల్గొన్న మారం



ఇఫ్తార్ విందులో ముస్లింలతో వెంకారెడ్డి

చీమకుర్తి: పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా శనివారం చీమకుర్తి పట్టణంలోని నెహ్రూనగర్‌లో స్థానిక ముస్లింలు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో వైఎస్సార్ సీపీ అద్దంకి పరిశీలకుడు మారం వెంకారెడ్డి ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరయ్యారు. ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. వారితో కలిసి ప్రార్థనలు చేసి ముస్లింలంతా సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు మౌలానా, లతీఫ్ బాయ్, అహ్మద్‌జానీ, రెహమాన్, ఎస్కే బాషా, వైఎస్సార్ సీపీ నాయకులు పేరం శ్రీనివాసరావు, పోకూరి రామకృష్ణారెడ్డి, చింతకింది అశోక్, బడే దశరథరామిరెడ్డి పాల్గొన్నారు.

ఫౌండర్ చైర్మన్ ఆధ్వర్యంలో...



ఇఫ్తార్ విందులో పాల్గొన్న ముస్లింలు

ఒంగోలు మెట్రో: ఫౌండర్ చైర్మన్ షేక్ ఖలీఫాతుల్లా బాషా ఆధ్వర్యంలో స్థానిక సుజాత నగర్‌లోని మసీద్ ఏ ఉమార్ మసీదులో శుక్రవారం రాత్రి ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ముస్లింలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నగరంలోని ముస్లింలకు ఫౌండర్ చైర్మన్ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఉమార్ మసీదులో ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందని తెలిపారు. కార్యక్రమంలో బ్రిలియంట్ కంప్యూటర్స్ అధినేత షేక్ న్యామతుల్లాబాషా, శ్రీకృష్ణ ట్రావెల్స్ అధినేత, కార్పొరేటర్ చెన్నుపాటి వేణు, వ్యాపారవేత్త కంది మురళి, మసీద్ కమిటీ సభ్యులు షేక్ ఆదిల్, షేక్ ఆహీత్ తదితరులు పాల్గొన్నారు.

పేస్‌లో క్లౌడ్ సెక్యూరిటీపై అవగాహన కార్యక్రమం

ఒంగోలు: స్థానిక పేస్ ఇంజినీరింగ్ కాలేజీలో క్లౌడ్ సెక్యూరిటీపై శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. సీఎస్ఐటీ చదువుతున్న విద్యార్థులకు హెక్సాగాన్ క్యాపబిలిటీ సెంటర్ ఆఫ్ ఇండియా సీనియర్ క్లౌడ్ కన్సల్టెంట్ యలవర్తి హృషీకేష్ అవగాహన కల్పించారు. ప్రస్తుతం ఉన్న సాంకేతికతపై అవగాహన కల్పించడంతో పాటు భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాలు ఈ రంగంలో ఎక్కువగా ఉంటాయన్నారు. కాలేజీ సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ మద్దిశెట్టి శ్రీధర్ మాట్లాడుతూ క్లౌడ్ సెక్యూరిటీపై కంపెనీలో ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉన్నాయని, అందుకు తగినట్లుగా క్లౌడ్ సెక్యూరిటీపై నైపుణ్యం సాధించాలని సూచించారు.

బీజేపీ కార్యాలయంలో ఆవిర్భావ దినోత్సవం

ఒంగోలు సెంట్రల్: బీజేపీ 44వ ఆవిర్భావ దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యాలయం ఆవరణలో ఒంగోలు నియోజకవర్గ అధ్యక్షుడు వైపీ యోగయ్యయాదవ్ ఆధ్వర్యంలో పార్టీ జెండా ఆవిష్కరించి పార్టీ ఆవిర్భావ దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. రెండు సీట్ల నుంచి నేడు దశాబ్దకాలంగా దేశాన్ని పాలిస్తూ దేశంలోని అన్ని రంగాలను ముందుకు తీసుకెళ్తున్న విషయాన్ని పార్టీ బాధ్యులు వివరించారు. 2029లో రాష్ట్రంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పార్టీ పార్లమెంట్ కన్వీనర్ సెగ్గం శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి డి.శివాజీ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షుడు అజయ్, ఉపాధ్యక్షురాలు జజ్జర కృష్ణవేణి, అమరసింహ, అధికార ప్రతినిధి బొద్దులూరి ఆంజనేయులు, అసెంబ్లీ కో కన్వీనర్ ఐ.సీతారామయ్య, ఎస్సీ, మహిళా మోర్చా అధ్యక్షులు పెరిక లక్ష్మణ్, తీగల సత్యవతి తదితరులు పాల్గొన్నారు. ముందుగా భారతమాత, దేశ నాయకుల చిత్రపటాలకు నివాళులర్పించారు.

టీడీపీ కూటమికి మరో షాక్



ఈతముక్కల, మదనూరు నాయకులు, కార్యకర్తలను వైఎస్సార్ సీపీలోకి ఆహ్వానిస్తున్న బాలినేని ప్రణీత్‌రెడ్డి



ఒంగోలు 3వ డివిజన్ నాయకులు, కార్యకర్తలకు వైఎస్సార్ సీపీ కండువాలు వేసి స్వాగతిస్తున్న ప్రణీత్‌రెడ్డి

- కొత్తపట్నం మండలంలో వైఎస్సార్ సీపీలోకి క్యూ కడుతున్న టీడీపీ, జనసేన కార్యకర్తలు
- బాలినేని ప్రణీత్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్ సీపీ కండువాలు కప్పుకున్న వంద మంది కార్యకర్తలు

ఒంగోలు: కొత్తపట్నం మండలంలో టీడీపీ కూటమికి వరుస షాక్‌లు తగులుతున్నాయి. ఇప్పటికే టీడీపీ, జనసేన కార్యకర్తలు వందలాది మంది వైఎస్సార్ సీపీలో చేరారు. శుక్రవారం కూడా భారీగా చేరగా, తాజాగా శనివారం ఈతముక్కల, మడనూరు గ్రామాలకు చెందిన 100 మంది టీడీపీ, జనసేన కార్యకర్తలు ఒంగోలులో బాలినేని నివాసానికి చేరుకుని వైఎస్సార్ సీపీ యువనేత బాలినేని ప్రణీత్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు. ఈతముక్కల నుంచి ఆంజనేయులు, శ్రీనాథ్, బద్రీ ఆధ్వర్యంలో, మడనూరు నుంచి మణికంఠారెడ్డి, ఉపసర్పంచ్ వెంకట్రావు ఆధ్వర్యంలో పార్టీలో చేరిన వారందరికీ వైఎస్సార్ సీపీ కండువాలు వేసి బాలినేని ప్రణీత్‌రెడ్డి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కె.బ్రహ్మయ్య మాట్లాడుతూ 10 సంవత్సరాలుగా జనసేన పార్టీ వల్ల నాశనమైపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. జగనన్న ఇచ్చిన ప్రభుత్వ నవరత్న పథకాలు ప్రజలందరికీ చేరువయ్యాయన్నారు. ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో పేద ప్రజలందరికీ పార్టీలకు అతీతంగా ఇళ్లపట్టాలు వచ్చాయన్నారు. ఇన్ని రకాల సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్న వైఎస్సార్ సీపీతో ఉంటే తాము మరింత మంచి కార్యక్రమాలు చేయడం సాధ్యపడుతుందని భావించి వైఎస్సార్ సీపీలో చేరుతున్నట్లు తెలిపారు.

ఒంగోలు 3వ డివిజన్‌లో వైఎస్సార్ సీపీలోకి 30 కుటుంబాలు..

ఒంగోలు: 3వ డివిజన్‌లోనూ టీడీపీ కూటమికి షాక్ తగిలింది. శనివారం సాయంత్రం 3వ డివిజన్‌లోని కేశవరాజుకుంటవాసి, టీడీపీ బూత్ కన్వీనర్, టీడీపీ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి కారాని శ్రీనివాస్‌తో పాటు టీడీపీ, జనసేనకు చెందిన 30 కుటుంబాల వారు వైఎస్సార్ సీపీలో చేరారు. వీరంతా స్థానిక బాలినేని నివాసానికి చేరుకుని బాలినేని ప్రణీత్‌రెడ్డితో వైఎస్సార్ సీపీ కండువాలు వేయించుకున్నారు. పార్టీలో చేరిన వారికి తప్పకుండా సముచిత స్థానం లభిస్తుందని ప్రణీత్‌రెడ్డి హామీ ఇచ్చారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో నిజాయితీగా అర్హులందరికీ పథకాలు అందుతున్నాయని, ఆ విషయాన్ని పరిశీలన చేసుకుని మీకు జరిగిన మంచిని విశ్లేషిస్తూ చుట్టుపక్కల వారిలో కూడా చైతన్యం తీసుకురావాలని కోరారు. తప్పుడు ప్రచారం చేయడం మన పని కాదని, వాస్తవాన్ని మాత్రమే ప్రచారం చేస్తూ రాబోయే ఎన్నికల్లో భారీ మెజార్టీ లక్ష్యంగా ముందుకు సాగుదామని అన్నారు. ఈ సందర్భంగా టీడీపీ కూటమి నాయకులు, కార్యకర్తలు వైఎస్సార్ సీపీలో చేరేందుకు కృషిచేసిన వైఎస్సార్ సీపీ డివిజన్ కార్పొరేటర్ గుండు ధనలక్ష్మి మధు, డివిజన్ అధ్యక్షుడు జాఫర్, వైఎస్సార్ సీపీ నాయకులు నాగబాబు, హబీబ్, వెంకట్, సుల్తాన్, బేధాశ్రీను తదితరులను ప్రణీత్‌రెడ్డి అభినందించారు.

సమ్మెటివ్ ప్రశ్నపత్రాలను పాఠశాలలకు చేర్చాలి

ఒంగోలు: సమ్మెటివ్ ప్రశ్నపత్రాలను స్కూల్ కాంప్లెక్స్‌ల నుంచి పాఠశాలలకు చేర్చాలని ఏపీ టీచర్స్ గిల్డ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కోడూరి వెంకట్రావు, సీహెచ్ ప్రభాకరరెడ్డి శనివారం ఒక ప్రకటనలో విద్యాశాఖ అధికారులకు విజ్ఞప్తి చేశారు. సమ్మెటివ్ అసెస్‌మెంట్ పరీక్షలు ఈ నెల 19వ తేదీ వరకు జరుగుతాయన్నారు. ప్రస్తుతం మండల విద్యావనరుల కేంద్రం నుంచి ప్రశ్నపత్రాలు తీసుకెళ్లాలని సూచిస్తున్నారని, ఇది కష్టతరంగా ఉందని అన్నారు. కొన్ని పాఠశాలలు మండల విద్యావనరుల కేంద్రం నుంచి దాదాపు 50 కిలోమీటర్ల దూరంలో ఉన్నాయన్నారు. అందువలన మండల విద్యావనరుల కేంద్రం నుంచి స్కూల్ కాంప్లెక్స్‌లకు చేర్చాలని, అక్కడి నుంచి సీఆర్‌పీల ద్వారా పాఠశాలలకు చేర్చేందుకు చర్యలు చేపట్టాలని కోరుతున్నామన్నారు. ఒకటో తరగతి నుంచి 8వ తరగతి వరకు ప్రతిరోజూ ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్ష నిర్వహించడం జరుగుతుందని, 9వ తరగతికి 9 గంటల నుంచి మధ్యాహ్నం 12.15 గంటల వరకు పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి రోజు పాఠశాలలు ఉదయం 7.45 గంటలకే ప్రారంభమవుతున్న నేపథ్యంలో మండల విద్యావనరుల కేంద్రాలకు వెళ్లి ప్రశ్నపత్రం తీసుకురావడం కష్టసాధ్యమని, ప్రశ్నపత్రాలను పాఠశాలలకు సరఫరా చేసే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు.

ఇంటింటికీ సంక్షేమ పథకాలు

- ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని సతీమణి శచీదేవి
- 15వ డివిజన్ సంతపేట, రాంనగర్‌లో ఇంటింటి ప్రచారం



37వ డివిజన్ గాంధీనగర్‌లో ప్రచారం చేస్తున్న బాలినేని శచీదేవి, బాలినేని శ్రీకావ్యకు హారతిస్తున్న మహిళలు

ఒంగోలు సబర్బన్: నగరంలోని 15వ డివిజన్‌లో భారీగా అభివృద్ధి పనులు చేపట్టినట్లు మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి సతీమణి శచీదేవి తెలిపారు. డివిజన్‌లోని సంతపేట సాయిబాబా గుడి పరిసరాలు, రాంనగర్‌లో మహిళలతో మమేకం–స్త్రీ శక్తితో శచీదేవి కార్యక్రమంలో భాగంగా శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్ సీపీ ఫ్యాన్ గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యేగా బాలినేని శ్రీనివాసరెడ్డిని, ఎంపీగా చెవిరెడ్డి భాస్కరరెడ్డిని గెలిపించాలని కోరారు. ఇప్పటికే డివిజన్‌లో చాలా అభివృద్ధి పనులు జరిగాయని, ఇంకా కొన్ని పనులు జరుగుతున్నాయని తెలిపారు. రామ్‌నగర్‌లోని గ్రీన్ బెల్ట్ పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. మరికొన్ని పనులు మంజూరై ఉన్నాయన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేద, బడుగు, బలహీనవర్గాలకు ఇంటింటికీ అందిస్తున్న నవరత్న పథకాల గురించి వివరించారు. అన్ని సంక్షేమ పథకాలతో పాటు ప్రధానంగా నవరత్నాలు–పేదలందరికీ ఇళ్లు కార్యక్రమాన్ని విప్లవాత్మకంగా చేపట్టి నగరంలోని నిరుపేదలైన 25 వేల మందికి ఇళ్ల స్థల పట్టాల రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు అందజేశామన్నారు. లబ్ధిదారులైన దంపతులకు దుస్తులు పెట్టి మరీ డాక్యుమెంట్లు అందజేసిన విషయం అందరికీ విదితమేనని గుర్తు చేశారు. ఇంటింటి ప్రచారంలో భాగంగా వైఎస్సార్ సీపీ కరపత్రాలు అందజేసిన శచీదేవి.. రానున్న ఎన్నికల్లో ఎంపీ, ఎమ్మెల్యే రెండు ఓట్లూ ఫ్యాను గుర్తుపై వేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో 15వ డివిజన్ కార్పొరేటర్ చింతపల్లి గోపీచంద్, రాంనగర్ హౌసింగ్ సొసైటీ చైర్మన్ వాకా రంగారెడ్డి, డివిజన్ అధ్యక్షుడు ఆనం శ్రీనివాసులరెడ్డి, మల్లవరపు అంజిరెడ్డి, ఎస్డీ ఇస్మాయిల్, చైతన్య, పసుపులేటి ఆదిలక్ష్మి, శివాజీ, దాకా శేషిరెడ్డి, వాకా అంజమ్మ, వాకా శేషిరెడ్డి, సుమతి, వాకా శేషమ్మ, మేకల రమణమ్మ, ఎం.విజయలక్ష్మి, ఆనం ప్రవీణ్‌కుమార్, ఎం.పేరమ్మ, షకీలా, శ్రీలక్ష్మి, రమ, తదితరులు పాల్గొన్నారు.

నవరత్న పథకాలకు జై కొట్టిన జనం

ఒంగోలు: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలైన నవరత్నాలకు జనం జై కొట్టారు. స్థానిక 37వ డివిజన్ పరిధిలోని గాంధీనగర్‌లో శనివారం నిర్వహించిన మహిళలతో మమేకం–స్త్రీశక్తితో శచీదేవి కార్యక్రమానికి నీరాజనాలు పలికారు. ఒంగోలు ఎమ్మెల్యే, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి సతీమణి శచీదేవి, కోడలు శ్రీకావ్య ఇంటింటి ప్రచారం నిర్వహించి 99 శాతం మ్యానిఫెస్టోను సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలుచేశారని, మీకు అన్ని పథకాలు అందాయా అంటూ మహిళలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రతి ఇంట్లో తమకు పథకాలు అందాయని, తెల్లకార్డు కలిగి ఉన్న ప్రతి ఒక్కరికీ వలంటీర్లే ఇంటికి వచ్చి మరీ అడిగి రాసుకుని పథకాలు వచ్చేలా చేశారని ఆనందంగా తెలిపారు. పథకానికి దరఖాస్తుచేసుకోవడం మొదలు.. బ్యాంకు ఖాతాలో నిధులు జమయ్యేంత వరకు వలంటీర్లే పర్యవేక్షించారన్నారు. నవరత్నాల పథకాలు తమ జీవితాలను మార్చాయంటూ పలువురు ఆనందంగా వివరించారు. డివిజన్‌లో జరిగిన అభివృద్ధిని వివరిస్తూ.. మరో వైపు జరగాల్సిన అభివృద్ధికి తమ వద్ద ప్రణాళికలను తెలియజేస్తూ బాలినేని శచీదేవి, శ్రీకావ్య ముందుకు సాగారు. ఈ దఫా ఎన్నికల్లో గెలిచిన తర్వాత 37వ డివిజన్ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తామన్నారు. మళ్లీ సంక్షేమ పథకాలు కొనసాగాలంటే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి కావాలని, నగరం అభివృద్ధి చెందాలంటే వాసన్నను అఖండ మెజార్టీతో గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని వారు అన్నారు. మరో మూడు రోజుల్లోనే మన పార్టీ మ్యానిఫెస్టో కూడా విడుదల కానుందని, ప్రజలంతా అండగా నిలిచి వాసన్న, జగనన్నలకు ఓటేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ డివిజన్ అధ్యక్షుడు గునుపాటి వెంకారెడ్డి, డివిజన్ ఇన్‌చార్జి మహేందర్‌రెడ్డి, మహిళా విభాగం జోనల్, జిల్లా అధ్యక్షుడు బడుగు ఇందిర, తమ్మినేని మాధవి, 37వ డివిజన్ యూత్ నాయకులు అడుసుమల్లి ప్రసన్న, రాము, రమణారెడ్డి, మాజీ ఎంపీటీసీ వెంకటేశ్వర్లు, సాయి, చక్రి, సురేష్, వీరారెడ్డి, లక్ష్మణ్, నాగూర్, బొమ్మినేని మురళి, ఒడా చైర్‌పర్సన్ సింగరాజు మీనాకుమారి, మేదర కార్పొరేషన్ చైర్మన్ కేతా లలిత నాంచారమ్మ, 32వ డివిజన్ కార్పొరేటర్ తాడి కృష్ణలత, 39వ డివిజన్ కార్పొరేటర్ గోలి లక్ష్మీకోటేశ్వరమ్మ, సాహిత్య అకాడమీ డైరెక్టర్ బొప్పరాజు జ్యోతి, ఆల్డా చైర్‌పర్సన్ కోసూరి రాధ, సోషల్ మీడియా కన్వీనర్ రాజిరెడ్డి, సుదర్శి కోటేశ్వరమ్మ, అమని, మాధవి, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి జన్మదిన వేడుకలు



వేడుకల్లో పాల్గొన్న మంత్రి మేరుగు నాగార్జున, నాయకులు

- పాల్గొన్న మంత్రి మేరుగు నాగార్జున

చీమకుర్తి రూరల్: వైఎస్సార్ సీపీ దర్శి అసెంబ్లీ అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి జన్మదిన వేడుకలను చీమకుర్తి పట్టణంలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బూచేపల్లి అభిమానులు శనివారం ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ సీపీ సంతనూతలపాడు అసెంబ్లీ అభ్యర్థి, మంత్రి మేరుగు నాగార్జున పాల్గొని కేక్ కట్ చేసి బూచేపల్లికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ చీమకుర్తి మండల అధ్యక్షుడు పమిడి వెంకటేశ్వర్లు, చీమకుర్తి టౌన్ అధ్యక్షుడు కృష్టిపాటి శేఖర్‌రెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ చిన్నపరెడ్డి మస్తాన్‌రెడ్డి, జేసీఎస్ టౌన్ కన్వీనర్ మంచా హరికృష్ణ, మున్సిపల్ చైర్‌పర్సన్ గోపవరపు రాజ్యలక్ష్మీచంద్ర, జెడ్పీటీసీ శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీలు జేష్ట శ్రీనివాసరావు, రావి లక్ష్మయ్య, నాయకులు మొగిలిశెట్టి వెంకటేశ్వర్లు, పాలడుగు సుబ్బారావు, రామబ్రహ్మం, సోమా శేషాద్రి, కాజా, సుందర రామిరెడ్డి, పాటిబండ్ల గంగయ్య, తప్పిట బాబూరావు, మార్కు, కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

రైజ్‌లో ముగిసిన శిక్షణ

ఒంగోలు: స్థానిక రైజ్ ఇంజినీరింగ్ కాలేజీలో శనివారం శిక్షణ కార్యక్రమం ముగిసింది. రైజ్ కృష్ణ సాయి ప్రకాశం గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్‌లో సీఎస్ఈ, సీఎస్ఈ డేటా సైన్స్, సీఎస్ఈ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విభాగానికి చెందిన విద్యార్థులకు మూడు రోజులపాటు బ్రాండ్ విజన్ సొల్యూషన్ ఇండియా సహకారంతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన సీనియర్ ట్రైనర్ ఆర్‌వీఎన్‌జీ సాయి ఈశ్వర్ విద్యార్థులకు వెబ్ అప్లికేషన్ డెవలప్‌మెంట్‌లో మోడరన్ టూల్స్ ఉపయోగించి మోర్ అట్రాక్టివ్ అండ్ ఫీచర్స్ కలిగిన అప్లికేషన్స్ ఎలా తయారు చేయాలనే దానిపై సమగ్రంగా శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణ ద్వారా నేడు విద్య, వ్యాపార, ఆరోగ్యం, రక్షణ, తదితర వాణిజ్య రంగాలలో అంతర్జాల అప్లికేషన్స్ ప్రాధాన్యత, ఆవశ్యకతలను దృష్టిలో ఉంచుకుని అప్లికేషన్ తయారీ విధానాన్ని సమగ్రంగా వివరించారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసపత్రాలు అందించారు. కార్యక్రమంలో కాలేజీ సెక్రటరీ శిద్దా హనుమంతరావు, డైరెక్టర్ డాక్టర్ ఏవీ భాస్కరరావు, గౌరవ చైర్మన్ ఇస్కాల చినరంగమన్నార్, విద్యార్థులు, సీఎస్ఈ విభాగం అధిపతి డాక్టర్ కె.నారాయణ తదితరులు పాల్గొన్నారు.



ప్రశంసపత్రాన్ని అందుకుంటున్న రైజ్ విద్యార్థులు

ఘనంగా పాలిటెక్నిక్ కళాశాల వార్షికోత్సవం

ఒంగోలు సెంట్రల్: స్థానిక డీఏ గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాల 42వ వార్షికోత్సవం, ఉద్యోగ విజయోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. జిల్లా పరిశ్రమ కేంద్రం జీఎం బి.శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. డిప్లమా విద్యార్థులకు అన్నివేళలా తమ సహకారం అందిస్తామని చెప్పారు. ఏపీఎస్ఎంఐడీసీ ఈఈ కె.వి జయభాస్కర్, మాస్టర్ కన్‌స్ట్రక్షన్స్ ఎస్.సుబ్బారావు, రిటైర్డ్ సివిల్ ఇంజినీర్ చక్కా సత్యనారాయణ పాల్గొని విద్యార్థులు భవిష్యత్‌లో ఉన్నత స్థాయికి చేరి చక్కగా రాణించాలని ఆకాంక్షించారు. ప్రిన్సిపాల్ పీవీఎల్ఎన్ శివప్రసాద్ విద్యార్థులు డిప్లమాలో నేర్చుకున్న మెళకువలు ఉద్యోగ సాధనకు చక్కగా ఉపయోగపడతాయని చెప్పారు. ఉద్యోగ విజయోత్సవంలో డిప్లమా ఫైనలియర్ చదువుతున్న వివిధ విభాగాలకు చెందిన 76 మంది ఉద్యోగాలు సాధించినట్లు చెప్పారు. విభాగాధిపతులు మోహర్‌బాబా, వి.లాజరస్‌బాబు, వి.శ్రీనివాసరావు, శివప్రసాద్, అనుపమ, డి.శ్రీనివాసరావు, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ ఎం.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. వివిధ ఆటల పోటీల్లో, అకడమిక్‌లో ప్రతిభ చాటిన విద్యార్థులకు బహుమతులు అందించారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.



ఉద్యోగాలు సాధించిన విద్యార్థులతో ప్రిన్సిపాల్, సిబ్బంది

ఘనంగా తాళ్లపాక అన్నమయ్య ఆరాధనోత్సవాలు

ఒంగోలు మెట్రో: తాళ్లపాక అన్నమాచార్య సంగీత సాహిత్య సేవా సమితి ఆధ్వర్యంలో తొలి తెలుగు వాగ్గేయకారుడు తాళ్లపాక అన్నమాచార్య 521వ వర్ధంతిని స్థానిక సంతపేట షిరిడీ సాయిబాబా మందిరంలో కొలువై ఉన్న శ్రీ అన్నమయ్య విగ్రహం వద్ద శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సమితి అధ్యక్షుడు ఐ.మురళీకృష్ణ మాట్లాడుతూ కలియుగ ప్రత్యక్ష దైవమైన వెంకటేశ్వరస్వామిపై 32 వేల సంకీర్తనలు రచించిన పదకవితా పితామహుడు అన్నమయ్య అని శ్లాఘించారు. వారు బోధించిన భక్తితత్వం, తెలుగుభాషకు చేసిన కృషి నేటి తరానికి మార్గదర్శకమని అన్నారు. ఆయన సాహిత్య ప్రచారానికి త్వరలో ఉచిత సంకీర్తన శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు తెలిపారు. అన్నమయ్యకు విశేష పూజలు, సామూహిక సంకీర్తన గళార్చన ప్రసాద వినియోగం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రకాశం జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు, అన్నమయ్య సాహిత్య పురస్కార గ్రహీత అధ్యక్షుడు పొన్నూరు శ్రీనివాసులు, సమితి ఉపాధ్యక్షురాలు కె.త్రిపుర సుందరి, మందిర నిర్వాహకులు అశహరి చంచలరావు, ఓరుగంటి ప్రసాద్, పి.జానకిరామ్, తరంగ గాయకుడు పింగళి వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.



అన్నమయ్యకు నివాళులర్పిస్తున్న రచయితలు, సాహిత్యవేతలు

14 వరకు ఓటర్ల నమోదు

కొత్తపట్నం: ఓటర్ల నమోదుకు ఈ నెల 14వ తేదీ వరకు గడువుందని, అర్హులంతా ఓటు హక్కు కోసం నమోదు చేసుకోవాలని డిప్యూటీ తహసీల్దార్ అర్జున్‌రెడ్డి సూచించారు. శనివారం స్థానిక తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ఓటు హక్కు లేని వారు సార్వత్రిక ఎన్నికల్లో ఓటు వేయాలంటే ఈ నెల 14వ తేదీ లోపు సమీపంలోని బీఎల్వోలను సంప్రదించి ధ్రువీకరణ పత్రాలు అందజేసి నమోదు చేసుకోవాలని కోరారు. ఆన్‌లైన్‌లో కూడా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. బీఎల్‌వోలకు వచ్చిన దరఖాస్తులను వెంటనే సూపర్‌వైజర్లకు అందజేసి ఓటు నమోదు చేయాలని సూచించారు.

సి-విజిల్ ఫిర్యాదుల పరిష్కారానికి ప్రాధాన్యం

- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్ మీనా



సీఈఓ నిర్వహించిన వీడియో సమావేశంలో పాల్గొన్న కలెక్టర్ దినేష్‌కుమార్, ఎస్పీ గరుడ్‌సుమిత్ సునీల్, జేసీ గోపాలకృష్ణ

ఒంగోలు అర్బన్: సి-విజిల్ యాప్ ద్వారా వచ్చే ఎన్నికల ఫిర్యాదుల పరిష్కారానికి అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈఓ) జిల్లా కలెక్టర్లకు సూచించారు. శనివారం సీఈఓ జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేశం నిర్వహించారు. ప్రకాశం భవనం నుంచి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్, ఎస్పీ గరుడ్ సుమిత్ సునీల్, జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ పాల్గొన్నారు. దీనిలో సీఈఓ మాట్లాడుతూ ఫిర్యాదుల పరిష్కారానికి, అక్రమంగా నగదు, ఇతర వస్తువుల తరలింపును అడ్డుకునేందుకు మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. ఓటర్లను ప్రలోభపెట్టేలా తరలిస్తున్న డబ్బు, వస్తువులను సమర్థవంతంగా నిలువరించి ఆయా వివరాలను ఈఎస్ఎంఎస్ యాప్‌లో నమోదు చేయాలన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా చూడాలన్నారు. కలెక్టర్లతో ఎస్పీలు సమన్వయం చేసుకుని పని చేయాలని ఆదేశించారు. కలెక్టర్ స్పందిస్తూ సి-విజిల్ యాప్‌లో వస్తున్న ఫిర్యాదుల్లో 95 శాతం పైగా కేసులను 100 నిమిషాల్లో పరిష్కరిస్తున్నామన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 5036 ఫారమ్–6 దరఖాస్తులు పరిష్కరించాల్సి ఉందని వాటిని సత్వరమే పరిష్కరిస్తామని తెలిపారు. సమావేశంలో ఆర్డీవో శ్రీలత, పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి విశ్వేశ్వరరావు, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ శ్రీనివాసరావు ఇతర అధికారులు పాల్గొన్నారు.

సాగర్ జలాలపై నిఘా ఉంచాలి

ఒంగోలు అర్బన్: సాగర్ జలాలు వృథా కాకుండా కాలువలపై రెవెన్యూ, మున్సిపల్, ఇరిగేషన్, పోలీసు శాఖల సిబ్బంది పక్కాగా పెట్రోలింగ్ నిర్వహించి నిఘా ఉంచాలని ఒంగోలు ఆర్డీఓ సుబ్బారెడ్డి సూచించారు. వేసవి నేపథ్యంలో తాగునీటి సమస్యపై శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆర్డీఓ మాట్లాడుతూ సాగర్ నీరు వచ్చే సమయంలో కాలువలపై 24 గంటలు నిఘా ఉంచాలన్నారు. సాగర్ జలాలు చెరువుల్లో నింపే సమయంలో వృథా కాకుండా ముందస్తు జాగ్రత్తలు వహించాలన్నారు. నగరంలో పైప్‌లైన్‌లు లీకులు లేకుండా చూడాలన్నారు. సమావేశంలో మున్సిపల్ ఇంజినీర్ జాని, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రామస్వామి, ఇతర ఇంజినీరింగ్ అధికారులు శ్రీనివాసరావు, మధుసూదనరావు, వలిబాబు, గిరిబాబు, కిరణ్ కుమార్, చైతన్యదారి తదితరులు పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందులో పాల్గొన్న బాలినేని ప్రణీత్‌రెడ్డి



ఇఫ్తార్ విందులో ముస్లింలతో బాలినేని ప్రణీత్‌రెడ్డి

ఒంగోలు సిటీ: నగరంలోని 9 డివిజన్ ఇందిరాకాలనీ మసీదులో శనివారం డాక్టర్ షేక్ శ్రీనుబాషా ఇచ్చిన ఇఫ్తార్ విందులో వైఎస్సార్ సీపీ యువ నాయకుడు బాలినేని ప్రణీత్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో రోజూ ఉపవాసం ఉండే వారితో బాలినేని ప్రణీత్‌రెడ్డి విందులో పాల్గొన్నారు. అనంతరం ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర నూర్ బాషా కార్పొరేషన్ చైర్మన్ రసూల్, నూర్ బాషా యూత్ కార్యదర్శి నెల్లూరు ఖాజా, కొప్పోలు మస్తాన్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.